నిమజ్జనానికి తరలిన గణనాథులు

• రూ. 85,116 పలికిన నర్సింహకాలనీ లడ్డూ

అయిజ, సెప్టెంబర్ 17 : పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలు, కాలనీలకు చెందిన గణ నాథులు నిమజ్జనానికి తరలాయి. 11రోజుల పాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు గురువారం ని మజ్జనానికి తరలాడు. వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో కృష్ణా, తుంగభద్ర నదులు, ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు తరలించారు. లడ్డూలను వేలం నిర్వహించగా నర్సింహకాలనీ గణేశుడి లడ్డూ శీలప్ప రూ. 85,116లకు, కొత్త బస్టాండ్ లడ్డూను రూ. 62,116లకు శ్రీరామ ట్రేడర్స్ అధినేత యుగంధర్‌రెడ్డి వేలంలో కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో గణేశ్ మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిసిన గణనాథుడు

ఆస్తి కోసం తల్లిని నిర్బంధించిన కొడుకు

• వృద్ధురాలి వేధిస్తున్న కొడుకు, కోడలు, మనవడు

• డీఎస్పీని ఆశ్రయించిన బాధితురాలు

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 17 : ఆస్తి కోసం కన్న తల్లిని నిర్బంధించి, నిత్యం వేధింపులకు గురి చేసిన ఘటన గద్వాల జిల్లా కేంద్రంలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వృద్ధురాలు రత్నమ్మ తెలిపిన వివరాల మేరకు.. జిల్లా కేంద్రంలోని బుర్దపేట కాలనీకి చెందిన రత్నమ్మకు కొడుకు, కొడలుతో పాటు మనువడు ఉన్నారు. రత్నమ్మ ఆస్తి కోసం కొడుకు అతని కుటుంబ సభ్యులు నిత్యం వేధింపులకు గురి చేసేవారని వాపోయింది. కొడుకు, కోడలు తినడానికి సరిగా తిండి పెట్టకుండా కేవలం ఒక్క పూట భోజనం అందించి ఓ గదిలో నిర్బంధించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. తన కొడుకు, కోడలు, మనువడి నుంచి తనకు రక్షణ కల్పించాలని డీఎస్పీని సత్యనారాయణను ఆశ్రయించింది. స్పందించిన డీఎస్పీ వృద్ధురాలు రత్నమ్మకు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేయాలని టౌన్ ఎస్సై శ్రీనివాస్‌ను ఆదేశించారు. దీంతో ఎస్సై వెంటనే కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు.

కల్యాణం కమనీయం

అయిజ, సెప్టెంబర్ 17 : శ్రీదేవి, భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛారణలు.. మేళ తాళాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ కమనీయంగా నిర్వహించారు. మండలంలోని ఉత్తనూరు గ్రామంలో కొలువుదీరిన ధన్వంతరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళ వారం పౌర్ణమిని పురస్కరించుకుని ధన్వంతరి వేంకటేశ్వరస్వామి మూల విగ్రహం తోపాటు జనార్ధనస్వామి, లక్ష్మీదేవిలకు అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను ముస్తాబు చేసి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 17 : జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఈనెల 19వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2019 జనవరి నుంచి వివిధ క్రీడల్లో పాల్గొన్న ఆధారాలతో జిల్లా క్రీడల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సాంస్కృతిక పోటీలను ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంస్కృతిక పోటీలు, సైన్స్ మేళా, జానపదంతో నృత్యబృందం, జానపద గీతాల బృందం, స్టోరీ, రైటింగ్, పోస్టర్ మేకింగ్, ఉపన్యాసం, కవిత్వం, యువ క్రాంతి తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని, వనపర్తిలోని ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు ఉంటాయని చెప్పారు. జిల్లా స్థాయిలో విజేతలైన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

అయిజ, సెప్టెంబర్ 17 : మండలంలోని పులికల్ పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలెక్టర్ సంతోష్ సస్పెన్షన్ చేసినట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. బీఎల్‌వో విధులు నిర్వహించడంలో అలసత్వం, గ్రామంలో శాఖపరమైన విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో తాసీల్దార్ జ్యోతి ఫిర్యాదు మేరకు సెస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చేస్తే ఎంతటివారైనా శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా అనంత పద్మనాభ వ్రతం

మల్దకల్, సెప్టెంబర్ 17 : మండలకేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో స్వయంభూగా వెలసిన అనంత పద్మనాభస్వామి వ్రతాన్ని మంగళవారం ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రమేశాచారి, ధీరేంద్రదాస్, రవిచారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు, పుష్ప అర్చన చేసి అనంతరం స్వామివారి వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతంలో గద్వాల, మల్దకల్ మండల బ్రాహ్మణ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, నందిన్నె ప్రకాశ్‌రావు, అరవిందరావు, బాబురావు, వెంకోబరావు, ముకుంద రావు, చంద్రశేఖర్ రావు, శ్రీనివాసుల శెట్టి, నాగరాజుశెట్టి, పద్మారెడ్డి, వీరారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రభుత్వం కొనసాగించాలి

కొత్తకోట, సెప్టెంబర్ 17 : బిల్డింగ్ వర్కర్స్ సంబంధించిన వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను ప్రభుత్వమే కొనసాగించాలని భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, వెంకటయ్య మాట్లాడుతూ అమడబాకుల గ్రామంలోని వర్కర్స్ కార్మికులతో సమావేశమై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్‌లకు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. ఈ నెల 18న చేపట్టిన కలెక్టరేట్ ధర్నాకు పెద్దఎత్తున తరలిరావాలని , అలాగే కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే 23న చలో హైదరాబాద్ లేబర్ కార్యాలయం వచ్చి ధర్నా నిర్వహించాలన్నారు.

విప్లవమూర్తి ఘన నివాళి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 17 : చైతన్య దీపిక, విప్లవ మూర్తి పెరియార్ రామస్వామి నాయకర్ అని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ రాజారాంప్రకాశ్ అన్నారు. జిల్లా కేందలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో పెరియార్ రామస్వామికి మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన ఉద్యమం, స్త్రీ స్వేచ్ఛ కోసం, దేవదాసి దురాచారాల నిర్మూలన కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో యువత సమాజంలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, నాయకంటి నరసింహశర్మ, బాలేమియా, ప్రవీణ్‌కుమార్, సతీశ్, చంద్రశేఖర్ ఉన్నారు.

అనాథలైన చిన్నారులు

వడ్డేపల్లి, సెప్టెంబర్ 17 : శాంతినగర్‌లో ఓ వృద్ధురాలు మృతిచెందడంతో ఆమె సంరక్షణలో ఉన్న ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. చిన్నారుల తల్లి ఏడు నెలల కింద అప్పుబాధలు తాళలేక ఆత్మహత్యకు పాల్పడడంతో అమ్మమ్మ సంరక్షణలో చిన్నారులు ఉండేవారు. అమ్మమ్మ కూడా చనిపోవడంతో వారు అనాథలుగా మారారు. ఆస్తి ఉన్నప్పటికీ కొంతమంది చేతిలో అది ఉండడంతో వారి నుంచి ఆస్తిని కాపాడి చిన్నారులకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సాగునీటి కాల్వలకు మరమ్మతులు

పాన్‌గల్, సెప్టెంబర్ 17: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సాగునీటి కాల్వలైన కేఎల్ఐ, భీమా కాల్వలు కోతకు గురై వివిధ గ్రామాల్లో రైతుల పంట పొలాల తీవ్రంగా నష్టపోయారు. ఈనేపథ్యంలో ఈ విషయాన్ని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి ఆయా గ్రామాల నాయకులు, రైతులు తీసుకెళ్లగా మంత్రి స్పందించి దెబ్బతిన్న కాల్వలకు యంత్రాల సాయంతో మరమ్మతులు చేపట్టారు. శాగాపూర్, మాధవరావు పల్లి, వెంగళాయిపల్లి, బండపల్లి, జమ్మాపూర్, దవాజీపల్లి, దొండాయిపల్లి గ్రామాల్లో చేపడుతున్న పనులను ఇరిగేషన్ అధికారి ఈఈ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీ టీం

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 17 : మహిళలు ఎలాంటి వేధింపులకు గురైన తక్షణమే షీ టీం నెంబర్ 8712670312కు సమాచారం అందిస్తే వేధించే వారిపై చర్యలు తీసుకుంటామని షీ టీం సభ్యుడు శేషన్న పేర్కొన్నారు. ఎస్పీ తోట శ్రీనివాసరావు ఆదేశాల మేర మంగళవారం జిల్లాకేంద్రంలోని వాగ్దేవి కాలేజీ విద్యార్థినులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు దివ్యవాణి, హన్మంత్, లోకేశ్వరి, కాలేజీ కరస్పాండెంట్ మహేంద్ర ఉన్నారు.

వృత్తి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీలకు వృత్తి శిక్షణ ఇచ్చేందుకు గుర్తింపు పొందిన సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి పద్మావతి తెలిపారు. ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పారశీకులకు విద్య, ఆరోగ్యం, అకౌంటింగ్, డైయిరీ ఫాం, ఫ్యాషన్ డిజైనింగ్, టూరిజం, హార్టికల్చర్, డ్రైవింగ్, ఎలక్ట్రిషన్, సెల్ఫ్ ఎంప్లాయింట్ తదితర వృత్తి శిక్షణ, ఉద్యోగ కల్పన కోసం ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఎన్ఎస్‌డీసీ, టాస్క్, మెప్మాతో పాటు గుర్తింపు పొందిన అనుసందానమైన సంస్థలై ఉండాలని, హైదరాబాద్‌లోని నాం పల్లి మైనార్టీ కార్యాలయంలో ఆక్టోబర్ 4 సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తులు అందజేయాలని ఆమె చెప్పారు. వివరాలకు 720785 4914 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

కుక్కల బెడద నుంచి కాపాడాలి

కొత్తకోట, సెప్టెంబర్ 17: పట్టణంలోని 15వ వార్డులో కుక్కల బెడద అధికంగా ఉందని వాటిని వేరొకచోటుకు తరలించాలని బుధవారం మునిసిపల్ చైర్‌పర్సన్ సుకేశినికి ఆ వార్డు కౌన్సిలర్ భాజామైనుద్దీన్ వినతి పత్రం అందజేశారు. వార్డులో కుక్కల వల్ల చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందని, అలాగే ఇండ్లలోకి వచ్చి దాడులు చేస్తున్నాయని, గుంపులుగా గుంపులుగా రావడంతో కాలనీ వాసులు బెదురుతున్నారని వాటిని పట్టుకొని దూర ప్రాంతాలకు తరలించాలని ఆయన వినతి పత్రంలో కోరారు. వినతి అందజేసిన వారిలో సాజద్‌అలీ, చాంద్‌పాషా, సుజాత, వికాస్ ఉన్నారు.



HILARIOUS RIOT
U/A
నేడే చూడండి
మీకు వశీకరణ
RITESH RANA'S SEQUEL
MYTHRI MOVIE MAKERS
మైత్రి
MYTHRI THEATRES
కిమలో
70 ఎంఎం ఏ/సి - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఎం.పి.మాల్ - కాచిగూడ
పత్తనెక్లిప్ మాల్ - కూడిగూడ
అశోక ఎ/సి - వై.జంక్షన్
PRISM మాల్ - గచ్చిబౌలి
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.015,6.15,9.15
AMR ఎఎంఆర్ - మౌలాలి
మూవీటైమ్ స్కైమాల్ - సనత్‌నగర్
మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
మధు ఎ/సి - శాలిబండ
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహ - మియాపూర్
పినీ స్క్వేర్ - ఉప్పల్
పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.40,6.30,9.40
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ఎంక్యూబ్ - అత్తాపూర్
పినీమార్ట్ - ఆర్.సి.పురం
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
రాధిక ఎ/సి - కాప్రా
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
అపర్ణ - నల్లగండ్ల
ఎం.జె.ఆర్ - నారపల్లి
షా ఎ/సి - చింతల్
జిపిఆర్ - కూకట్‌పల్లి
లక్ష్మీకళ - మూసాపేట
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,6.00PM
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,6.00PM
శ్రీరాములు - మూసాపేట 11.00,6.00PM
తారకరామ - కాచిగూడ 11.00,6.00PM
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,6.00PM
వెంకటరమణ కాంప్లెక్స్ - కాచిగూడ
రామకృష్ణ 70 - అబిడ్స్
విజేత ఎ/సి - బోరబండ
వైజయంతి ఎ/సి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ 70 - అంబర్‌పేట
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
పంపూర్ణ - వనస్థలిపురం
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్
భుజంగ 70 - జీడిమెట్ల
ప్పష్ప ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్
సాయిరంగ ఎ/సి - మియాపూర్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీలక్ష్మి ఎ/సి - కర్నన్‌ఘాట్
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శివశక్తి ఎ/సి - కాప్రా
ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
వరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
ఎపిఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
నిజామాబాద్ జిల్లా
దేవి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
రీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్
ఛుందావన్ ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
పినిమాక్స్ - గద్వాల్
పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్
నల్గొండ జిల్లా
మార్తసారథి - కల్వకుర్తి
వెంకటేశ్వర - నల్గొండ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
అదిలాబాద్ జిల్లా
మహేశ్వరి ఎ/సి - అదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
పెద్దపల్లి జిల్లా
సాయిదత్త 70 ఎ/సి - మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా
ఏషియన్ శ్రీలక్ష్మి - కాందూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
రాయచూర్
మిర